276) సావేరి

ప॥ వద్దు వద్దు మీలోన వట్టివాదులు। సుద్దుల మాటలకే సూడువట్టేరా॥

చ॥ పంతములాడితేనేమి బలిమి చేసితేనేమి। వింతలేని మనసుల వెలదులకు।
దొంతర వలపులెల్ల తోడుతనే వెంటరాగ। యింతమాత్రపు వలపులివి చెల్లవా॥

చ॥ గబ్బితనమైననేమి గర్వము చూపిననేమి। వుబ్బేటి జవ్వనముల వువిదలకు।
నిబ్బరపు టాసలెల్ల నిండుకొని వుండగాను। అబ్బురపు దమకములవి మానీనా॥

చ॥ కన్నుల నొక్కిననేమి కౌగిలించుకొన్న నేమి। నిన్నుగూడి వుండినట్టి నెలతలకు।
మన్నించు శ్రీవేంకటేశ మరి నీ యానవుండగా। సన్నపు మోవితీపుల చవులెక్కవా॥